నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం 24, ఫిబ్రవరి 2024 పేజీలు: 04

## వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి



2


## దిండి దుందుబి వాగులో

# ఇసుకాసురులు తోడేస్తున్నారు

### భూగర్భ జలాల్లో అడుగంటే ప్రమాదం..

- ప్రజా ప్రతినిధులకు కొమ్ముకాస్తున్న సంబంధిత అధికారులు?
- నియోజకవర్గంలో విచ్చలవిడిగా ఇసుక వ్యాపారం..
- నెంబర్ ప్లేట్లు లేకుండా జోరుగా ఇసుక వ్యాపారం..
- గృహనిర్మాణదారులకు అధికరేట్లకు అమ్ముతున్న వైనం..
- పర్మిషన్ల పేరుతో విడిగా ఇసుక వ్యాపారం..
- ప్రజా ప్రతినిధుల అండదండలతో జోరు వ్యాపారం?
- ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న అక్రమ ఇసుక వ్యాపారులు..



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేష్, ఫిబ్రవరి 23:

**క్షేత్రస్థాయిలో ఇసుక అక్రమ** వ్యాపారంపై కొరడా రులిపించాలని సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ ప్రకటన చేసినప్పటికీ అందుకు భిన్నంగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని దిండి చింతపల్లి, దుంబిబి ప్రధాన కాలువ నుండి నిత్యం వందల ట్రాక్టర్లు, టిప్పర్రు అధికారుల, ప్రజా ప్రతినిధుల అండదండలతో ఇసుక అక్రమ వ్యాపారస్తులు గృహ నిర్మాణదారుల జేబులు గుల్ల చేస్తూ రాజ్యమేలుతున్నారని నియోజకవర్గ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పనుల పేరిట నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో సిసి రోడ్ల పనులు ప్రారంభం కావడం జరిగింది. ఇదే అదునుగా చేసుకున్న ఇసుక అక్రమ వ్యాపారస్తులు రాత్రి, పగళ్ళు అనే తేడా మిగతా 2లో..



## ఓటు హక్కు వినియోగంలో

# యువత ముందుండాలి

డిఆర్డిఏ పిడి,జిల్లా స్వీప్ నోడల్ అధికారి చిన్న ఓబులేష్

2

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే

2

# లాస్య నందిత దుర్మరణం

- డ్రైవర్ నిర్లక్ష్యం వలన ఎమ్మెల్యే మృతి డ్రైవర్ పై పలు సెక్షన్ల పై కేసు నమోదు






# దిండి దుందుబి వాగులో ఇసుకాసురులు తోడేస్తున్నారు





(మొదటిపేజీ తరువాయి..)

లేకుండా ఇష్టానుసారంగా దుందుభి వాగులో నుండి ఇసుకను తోడేస్తూ కాసుల వర్షం కురిపించు కుంటున్నారు.

**పర్మిషన్ల పేరుతో విచ్చలవిడిగా ఇసుక మాఫియా వ్యాపారం..**

పేరుకు మాత్రం గ్రామాభివృద్ధి పేరుమీద సిసి రోడ్ల నిర్మాణం కోసం అధికారికంగా రోజుకు ఒక్కో ట్రాక్టర్ ఆ గ్రామానికి సంబంధించిన సిసి రోడ్లను బట్టి రోజుకు రెండు ట్రిప్పుల చొప్పున ఇసుకను తీసుకువెళ్లాలని సంబంధిత రెవెన్యూ అధికారులు లెటర్ పూర్వకంగా ఇవ్వడం జరుగుతుంది. ఇసుక అక్రమ వ్యాపారస్తులు ఇదే అదునుగా చేసుకొని రెండు ట్రిప్పుల కంటే అధికంగా లాభాలు రావడం పట్ల పర్మిషన్ పేర్లతో రోజుకు నాలుగైదు సార్లు నియోజకవర్గంలోని ప్రధాన కాలువల నుండి ఇసుకను తోడేస్తున్నారు. తమ ఇష్టానుసారంగా ఇసుకను తోడేస్తే భూగర్భ జలాలు అడగంటే ప్రమాదం ఉందని పలువురు మేధావులు చర్చించుకుంటున్నారు.

**స్వరంగం మాదిరిగా ప్రధాన కాలువలను తోడుస్తున్నారు..**

మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా ఇసుక అక్రమ వ్యాపారస్తులు నియోజకవర్గంలోని డిండి ప్రధాన కాలువ నుండి వారి మన్నెవారిపల్లిఎస్ ఎల్ బి సి దగ్గర, సిద్దాపూర్ వాగులో నుండి నిత్యం వందల సంఖ్యలో ఇసుకను తోడేస్తూ గృహనిర్మాణదారుల జేబులు గుల్ల చేస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఏమైనా..**

సంబంధిత రెవెన్యూ, పోలీస్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల నియోజకవర్గంలోని విచ్చలవిడిగా ఇసుక మాఫియా పేట్రేగిపోతుందని నియోజకవర్గ ప్రజలు విమర్శిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇసుక తరలింపు పై సంబంధిత అధికారులు దృష్టి సారిస్తే ఇసుక మాఫియా ను అరికట్టే అవకాశం ఎంతైనా ఉందని ఆయా మండలాల ప్రజలు అంటున్నారు.

**నెంబర్ ప్లేట్స్ లేకుండా ఇసుక తరలింపు..**

నియోజకవర్గంలోని అమ్రాబాద్, పదర, లింగాల, బల్మూరు, ఉప్పునుంతల, వంగూరు మండలాల నుండి నిత్యం వందల సంఖ్యలో ట్రాక్టర్లు నెంబర్ ప్లేట్లు లేకుండా తమ ఇష్టానుసారంగా ప్రధాన కాలువ నుండి ఇసుకను చూడు రాజమేలుతున్నారని ఆయా మండలాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా బడా కాంట్రాక్టర్ల టిప్పర్లు నిత్యం ఇసుకను తరలిస్తున్నారని ఆరోపణలు




వినిపిస్తున్నాయి. అదేవిధంగా జెసిపిలు, హిటాచిలను దుందుభి వాగులో ఇసుకను తోడేస్తున్నారు. ఉప్పునుంతల మండల పరిధిలోని కాంసానిపల్లి, మొల్గార, సదగోడు, జప్తి సదగోడు గ్రామాలలో వ్యవసాయ పొలలాలో ఇసుక డప్పింగులు దర్శనమిస్తున్నాయి. నియోజకవర్గంలో పేట్రేగిపోయిన ఇసుక మాఫియా పై సంబంధిత జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి విచ్చలవిడిగా వ్యాపారం కొనసాగిస్తున్న కొరడా రులికించవలసిన బాధ్యత ఎంతైనా ఉందని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.

# సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత దుర్మరణం

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన సికింద్రాబాద్- కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత. సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్. వివరాల ప్రకారం, తేది: 22-02-2024 నాడు రాత్రి 11:00 గంటల సమయంలో సికింద్రాబాద్- కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత, తన కుటుంబసభ్యులతో కలిసి రెండు కార్లలో వెళ్ళి సదాశివపేట మండలం ఆరూర్ గ్రామంలోని మిస్కిన్ షా బాబా దర్గాను సందర్శించుకొని తిరిగి హైదరాబాద్‌కు వచ్చారు. ఆ సమయంలో ఎమ్మెల్యే లాస్య నందిత తన కారు మారుతీ %ఖా%6, నెంబర్ %ుూ-09-++-ు/=%-1955 గల దానిలో ప్రయాణిస్తున్నారు. వారు హైదరాబాద్ చేరుకున్న తరువాత ఎమ్మెల్యే లాస్య నందిత అల్పాహారం తినాలని షామీర్‌పేట్ వద్ద %ూ==% ఎక్కి, సంగారెడ్డి వైపు వస్తుండగా సుల్తాన్‌పూర్ టోల్ ప్లాజా దాటిన తర్వాత సుమారు 05:10 గంటల సమయంలో డ్రైవర్ ఆకాష్ అకస్మాత్తుగా నిద్రమత్తులోకి జారుకోవడం వలన, డ్రైవింగ్‌పై నియంత్రణ కోల్పోయి ఎడమ వైపు ఉన్న %ూ==% మెటల్ బీమ్‌కు బలంగా డీకొనడం వలన ఎమ్మెల్యే లాస్య నందిత అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తీవ్ర గాయలైయన డ్రైవర్ ఆకాష్‌ను వెంటనే మదీనాగూడలో గల శ్రీకర్ ఆస్పత్రికి తరలించడం జరిగింది. ఎమ్మెల్యే లాస్య నందిత మృతదేహాన్ని సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించి ఫోరెన్సిక్ వైద్యుల సమక్షంలో శవపరీక్ష నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. నివేదిత (తండ్రి స్వర్గీయ సాయన్న), వయస్సు: 40 సంవత్సరాలు, నివాసం ఫ్లాట్ నం.47 గృహలక్ష్మి కాలనీ, ఖార్కానా సికింద్రాబాద్. ఫిర్యాదు మేరకు పటాన్ చెరువు పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి ప్రమాదం జరగడానికి గల కారణాలను తెలుసుకోవడానికి నిపుణుల సమక్షంలో దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు.

# ఓటు హక్కు వినియోగంలో యువత ముందుండాలి

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 23**




పద్దెనిమిది యేళ్ళు నిండిన యువతీ, యువకులు నూతన ఓటరుగా నమోదు చేసుకొని, ఓటు హక్కు వినియోగంపై ఆసక్తి పెంచుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి, పార్లమెంట్ ఎన్నికల స్వీప్ జిల్లా నోడల్ అధికారి పి. చిన్న ఓబులేసు అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం అనే అంశంపై పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిఆర్డిఏ పిడి స్వీప్ నోడల్ అధికారి చిన్న ఓబులేష్ మాట్లాడుతూ... భారతదేశం ప్రజాస్వామ్య దేశం, ప్రజలే ప్రభుత్వాలను ఏర్పాటు చేసే విధానం లో ఓటు హక్కు విలువైనదని అన్నారు. ఓటుతో దేశాన్ని భవిష్యత్తును మార్చుకోవాలని చెప్పారు. ఓటు హక్కు ప్రజలందరికీ సమానంగా ఉంటుందన్నారు. నూతనంగా 18 ఏళ్ల వయస్సు నిండిన యువతీ యువకులు తప్పని సరిగా ఓటు నమోదు చేసుకోవాలని భవిష్యత్తును మార్చుకోవాలన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 01 ఏప్రిల్ 2024 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు నూతన ఓటరుగా ఫారం 6 ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఆన్లైన్ ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేలా అవగాహన కలిగిస్తూ తోటి వారిని ప్రోత్సహించాలని కోరారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం బూతు లెవల్ అధికారులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నూతనంగా ఓటరు నమోదు పై విద్యార్థులు విస్తృత అవగాహన కలిగి ఉండాలన్నారు. యువత తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా ఓటును వినియోగించుకుని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటును వినియోగించుకునేలా యువకులు పాటుపడాలన్నారు. ఓటు చైతన్యానికి నిర్వహించే స్వీప్ కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి ఓటర్ ప్రతిజ్ఞను చేయించి, ఓటు విశిష్టత నూతన ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా, డిఆర్డిఏ అడిషనల్ పిడి లక్ష్మీనారాయణ, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, లెక్చరర్ మల్లికార్జున్, ఏ పి డి శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు, డిఆర్డిఏ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 23:**

మేడారం మహా జాతర వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు మేడారం వెళ్లారు.మార్గమధ్యంలో తొలుత గట్టమ్మ దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు.అనంతరం వారు మేడారం వెళ్లి వనదేవతలు అడవి తల్లి బిడ్డలు.వీర వనితలు సమ్మక్క సారాలమ్మలు గద్దెకు చేరుకున్న సందర్భంగా వారు సమ్మక్క సారాలమ్మ లకు పూజలు చేసి మొక్కుకున్నారు. అంతేకాకుండా గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్, సీఎం రేవంత్ రెడ్డి లు అధికార హోదాలో తొలిసారిగా మేడారం పర్యటించి తల్లుల దర్శనం చేసుకోవడం విశేషంగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జి ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ..ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడిపంటలతో పసిడి కాంతులతో సుభిక్షంగా ఉండాలని సమ్మక్క సారలమ్మలను వేడుకున్నట్లు తెలిపారు.



# ఆర్ఎంపిల క్లినిక్‌లపై దాడులను ఆపాలి

- ప్రాథమిక చికిత్స మాత్రమే చేయండి
- ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాస్ రావు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 23:**

గతకొద్ది రోజులుగా రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఉన్న ఆర్ఎంపి ,పియంపి ల క్లినిక్ లపై వైద్య శాఖ అధికారులు చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాస్ రావు జిల్లా కమిటీ సభ్యులు షేక్ నాగుల్ మీరా శుక్రవారం ఓ ప్రకటనలో అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో పేదప్రజలకు ప్రాథమిక వైద్యాన్ని అందిస్తున్న గ్రామీణ వైద్యులపై వైద్య శాఖ అధికారులు చేస్తున్న దాడులపై పునరాలోనచేయాలని కోరారు. కొంతమంది గ్రామీణ వైద్యులు పరిమితికిమించి చేస్తున్న అనైతిక వైద్య పద్ధతులను మార్చుకోవాలని హితవు పలికారు. అడ్డగోలుగా వైద్యం చేస్తున్న ఆర్ఎం పిల వ్యవహారశైలి వలన గ్రామీణ వైద్య వ్యవస్థకి కళకంగా మారే అవకాశం ఉందన్నారు.ఇకనైనా గ్రామీ ణ వైద్యులు బాధ్యతయుతమైన వైద్యం అందించాలన్నారు.



# మిర్యాలగూడలో భారతదేశ మాజీ ప్రధాని మంత్రి, భారతరత్న స్వర్గీయ పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటు చేస్తాం ముక్తకంఠంగా ప్రకటించిన వక్తలు



**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 23 :** భారతదేశానికి పీవీ నరసింహారావు చేసిన సేవలు శల్గానీయమని ఆయన సేవలను గుర్తు ఉండేలా మిర్యాలగూడ పట్టణంలో ఆయన విగ్రహాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని మిర్యాలగూడ బ్రాహ్మణ పరిషత్ మరియు మిర్యాలగూడ నియోజకవర్గ బ్రాహ్మణ అఫీషియల్ అండ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ముక్తకంఠంగా ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక విగ్నేశ్వర ఆలయంలో జరిగిన పీవీ నరసింహారావు స్మృతంజలి సభలో పలువురు బ్రాహ్మణ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ బ్రాహ్మణ వెల్ఫేర్ ప్రొఫెషనల్ కమిటీ గౌరవ సలహాదారుడు వెంకటేశ్వరరావు, పులి కృష్ణమూర్తిలు సభ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు చేసిన సంస్కరణల వల్ల భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన ఐదో స్థానంలో ఉన్నదని పేర్కొన్నారు .గొప్ప మానవతావాది ఆయన జాతీయ ఉద్యమంలో కొప్పోలు వెంకటేశ్వరరావు అన్నారు. బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ కమిటీ జిల్లా అధ్యక్షులు మురళీ శర్మ మాట్లాడుతూ తెలుగు వారందరూ గర్వింపదగ్గ వ్యక్తి నరసింహ రావు అని చెప్పారు. మిర్యాలగూడ బ్రాహ్మణ అఫీషియల్ ఫ్రెండ్ ప్రొఫెషనల్ కమిటీ అధ్యక్షులు వెంకటరమణారావు మాట్లాడుతూ పివి నరసింహారావు భారతరత్న ఇవ్వటం గర్వించదగ్గ విషయం అన్నారు. బోయినపల్లి భుజంగరావు మాట్లాడుతూ భారతదేశ నడుస్తుందంటే ఆయన చేసిన సంస్కరణ లే కారణమన్నారు. సీనియర్ అడ్వకేట్ టీ మల్లికార్జునరావు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ వ్యక్తి పివి నరసింహారావు అని అన్నారు. గౌరవ సలహాదారుడు కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రధానమంత్రి అయిన ఏనాడు బేశ్జాలకు వెళ్లలేదని చెప్పారు. అడ్వకేట్ రఘురాం రావు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థను సామాన్యులకు సైతం అందుబాటులోకి తీసుకొచ్చిన వ్యక్తి పివీ అని అన్నారు. బ్రాహ్మణ సంఘం సీనియర్ సభ్యులు చెన్నూరు రంగారావు మాట్లాడుతూ ఆయన తీసుకొచ్చిన భూసంస్కరణాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని చెప్పారు. పివీ కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. టి రామ రంగారావు మాట్లాడుతూ ఇవి నరసింహారావు లా చేసిన యూనివర్సిటీ లో తాను లా చేయడం నాకు గొప్ప అనుభూతినిస్తుందని చెప్పారు. చిట్యాల వెంకటరమణ మాట్లాడుతూ ఢిల్లీలో పివీ జ్ఞాపకార్థం జ్ఞానభూమి ఏర్పాటు చేయాలని కోరారు .సీనియర్ ప్రజాలహరి ఎడిటర్ చిట్యాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మిర్యాలగూడ పీవీ నరసింహారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సభాముఖంగా కోరారు. వారి విజ్ఞప్తికి కమిటీ వారు స్పందిస్తూ సాధ్యమైన త్వరలో పివి విగ్రహం ఏర్పాటు చేయడానికి ఒక కమిటీ వేసి ఏర్పాటు చేస్తామని చెప్పారు. వినాయక స్వామి సేవా సమితి గౌర అధ్యక్షులు కేఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ పివి నరసింహారావు సాహిత్య%శీ%పై మక్కువ ఎక్కువ అని అన్నారు. పివి రాజకీయ ప్రస్థానం, ఆయన సంస్కరణలు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ సభ్యులు కుర్మిటి రాధాకృష్ణ, జగదీష్, పుల్లాబట్ల లక్ష్మీనరసింహ శర్మ, సుజిత తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోని సబ్ ఇన్స్పెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన గోవిందపురం (ఏ) గ్రామ కాంగ్రెస్ నాయకులు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 23:** ఎంపీడీవో తో గ్రామానికి సంబంధించిన అభివృద్ధి గురించి చర్చించటమైనది. అదేవిధంగా ఎస్సై కి గ్రామంలో శాంతి భద్రతల విషయము గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గోవిందాపురం (ఏ) గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాగం పాపారావు మండల నాయకులు భాగం నాగేశ్వరరావు ఎస్సీ సెల్ అధ్యక్షుడు గండమాల రాయప్ప మరియు గుండప నేని రాజేంద్ర బాబు మొదలగు వారు పాల్గొన్నారు.






## నల్గొండ బి.జె.పి పార్లమెంట్ సమావేశం









**నల్గొండ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 23 :** నల్గొండ జిల్లా కార్యాలయంలో బిజెపి నల్గొండ పార్లమెంట్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నల్గొండ పార్లమెంట్ ప్రభారి శ్రీ చడా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 28వ తారీఖు నాడు నల్గొండ పార్లమెంట్ దేవరకొండ నియోజకవర్గానికి డిండి మండలం బిజెపి విజయ్ సంకల్పయాత్ర ప్రారంభం అవుతున్నది కావున బిజెపి నాయకులు, కార్యకర్తలు, మోడీ అభిమానులు, జాతీయ వాదులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, ప్రజలు మరియు విద్యార్థి నాయకులు ఈ యొక్క యాత్రను పాల్గొని దేశం కోసం మోదీ – మోదీ కోసం మనం అనే నినాదంతో ముందుకి తూగుతూ నల్గొండ పార్లమెంట్ లో బిజెపి జెండాని ఎగిరేసి నరేంద్ర మోడీ కి బహుమతిగా పంపిద్దాం. ఈ యొక్క కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీ నాగం వర్షిత్ రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు భాగ్యరెడ్డి రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కో-కన్వీనర్ తుక్కని మన్మధ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ నూకల నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీమతి శ్రీదేవి రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కేతావత్ లాలూ నాయక్, దళిత మోర్చ రాష్ట్ర కార్యదర్శి మరియు యాత్ర ఇంచార్జ్ శ్రీ పోతుపాక సాంబయ్య, అసెంబ్లీ కన్వీనర్లు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సి సి రోడ్ల నిర్మాణం కోసం ఎంపీ నిధులచే రూ. 50 లక్షలు మంజూరు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 23:** అచ్చంపేట నియోజకవర్గంలోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పోతుగంటి రాములు ఎంపీ నిధులతో నియోజకవర్గంలో ఉన్న కార్యకర్తలకు ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రోసిడింగులను ఎంపీ రాములు అందజేయడం జరిగింది. అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం చిట్లంకుంట గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణానికి రూ. 25 లక్షలు, ఉప్పునుంతల మండలం ఈరత్వాని పల్లి గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణానికి రూ. 10 లక్షలు, రావిచెడు గ్రామంలో సిసి రోడ్ నిర్మాణానికి రూ. 15 లక్షలు నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు ఎన్ ఆర్ ఈజీ ఎస్ నిధుల నుంచి మొత్తం రూ.50 లక్షల మంజూరు చేయడం జరిగింది. శుక్రవారం హైదరాబాదులో ఎంపీ రాములు క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు నిధులకు సంబంధించిన ప్రోసీడింగ్స్ గ్రామాల నాయకుల కు అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు నాగర్ కర్నూల్ ఎంపీ రాములుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగం, వెంకటేష్ యాదవ్, వెంకట్ రామ్ నాయక్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.





## గోవిందపురం (ఎల్) గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్ ఫిబ్రవరి 23:** జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు శుక్రవారం నాడు బోనకల్ మండలంలో గల లక్ష్మీపురం గోవిందపురం (ఎల్) ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులను ఉపాధ్యాయులను పాఠశాల వసతులను అడిగి తెలుసుకోగా వారు ఇంగ్లీష్ ఉపాధ్యాయుల కొరత ఉంది అని తెలియజేయగా వెంటనే డి ఈ ఓకి ఫోన్ చేసి తక్షణమే భర్తీ చేయాలని కోరడం జరిగింది. అనంతరం మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉందో తెలుసుకొని పిల్లలకు పరిశుభ్రంగా భోజనం తయారు చేసి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు హాజరైనారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

### బోనకల్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుబాబు




**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 23:** బోనకల్ మండలంలోని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు స్వీకరించిన మధుబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ కు మండల ప్రజలు సహకరించాలని ఆమె తెలిపారు. బాధితులు ఏ అవసరం వచ్చినా నేరుగా సంప్రదించాలని పైరవీకారులను వెంట తీసుకురావద్దని ఎస్సై సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామని గంజాయి, పేకాట తదితర తదితర మాదకద్రవ్యాల విక్రయాలపై దృష్టి సారిస్తామని అదేవిధంగా చోటామోటా నాయకులు సెటిల్మెంట్లకు పాల్పడిన సహించమని లా అండ్ ఆర్డర్ పర్యవేక్షణకు కృషి చేస్తానని మధుబాబు అన్నారు. అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుందని అక్రమ మట్టి తవ్వకాలు విచ్చలవిడిగా తరలిస్తున్నారని అటువంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అన్నారు. యువత చెడు వ్యసనాలకు లోనై గంజాయి సేవిస్తున్నారని సమాచారం కూడా ఉందని వాటన్నింటినీ అరికట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. మండల పరిధిలో రాత్రి పగలు తేడా లేకుండా బెల్టు దుకాణాల ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని జనావాసాల మధ్య ఉన్న బెల్టు దుకాణాలను తొలగించేల చర్యలు చేపడతామని తెలిపారు. ముఖ్యంగా యువతరం చెడు వ్యసనాలను విడనాడాలని ఫ్రెండ్లీ పోలీస్ కి సహకరించాలని యువతరం తలుచుకుంటే దేన్నైనా సరే మార్చగలిగే సత్తా కేవలం యువతరానికే ఉందని మండలాన్ని పేరు తెచ్చే విధంగా యువతరం ముందడుగు వేయాలని ఆయన సూచించారు.

# సాయన్నకు దక్కని గౌరవం, లాస్య నందితకు దక్కింది





## ఐదు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన దళిత ఎమ్మెల్యేకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేయని కేసీఆర్

## నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం లాస్య నందితకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి వైద్యులు రిపోర్ట్ ప్రకారం సిట్ బెల్ట్ పెట్టుకోలేదని, 6 దంతాలు ఊడిపోయాయని తైబోన్, రిప్స్ ఫ్రాక్చర్ అయిందని, ఎడమకాలు విరిగిపోయిందని, ఆమె తలకు బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం, భౌతికయాన్ని కారా నాలోని ఎమ్మెల్యే నివాసానికి తరలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే.ఏ పాల్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు హరీష్ రావు, మల్రి రాజశేఖర్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ వెన్నెల గద్దర్, బిజేపి సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ శ్రీ గణేష్, గజ్జల నాగేష్, క్రిశాంక్, ఎర్రోళ్ల శ్రీనివాస్ లాస్య నందిత భౌతికయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సాయన్న అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలోని ఎమ్మెల్యే నివాసం నుండి సికింద్రాబాద్ మారేడ్ పల్లి మీదుగా మహేంద్ర హిల్స్ లోని హిందూ స్మశాన వాటికకు అంతిమయాత్ర వెళ్ళింది. ఎమ్మెల్యే లాస్య నందిత బోతికాయాన్ని ప్రభుత్వా లంచనాలతో అంత్యక్రియలు జరిపారు. ఈ కార్యక్రమంలో జుక్కుల మహేశ్వర్ రెడ్డి, నివేదితలతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ యువ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మృతి

### పార్థివ దేహాన్ని సందర్శించి కన్నీటి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర రామమూర్తి



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఫిబ్రవరి 23:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత అకాల మృతి పట్ల, బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ మాజీ ఇంచ్చార్జీ బొమ్మెర రాంమూర్తి తీవ్ర సంతాపం వ్యక్తం చేసి పార్థివ దేహానికి నివాళ్ళు.తన తండ్రి మాజీ ఎమ్మెల్యే శ్రీ సాయన్న మృతితో ఆయన ఆశయ సాధనకోసం అతి పిన్న వయస్సులో ఎమ్మెల్యే గా ఎన్నికై అందరి మన్ననలు పొందుతున్న లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయం.సంవత్సరం క్రితం పెద్దలు శ్రీ సాయన్న మరణం, ఇప్పుడు ఆయన కూతురు నందిత అకాల మృత్యువుకు లోనుకావడం విచారకరమని బొమ్మెర రామమూర్తి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.శోకతప్తులైన లాస్య నందిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ..మరణించిన లాస్య నందిత ఆత్మకు శాంతి చేకూరాలని ఆ.. బగవంతున్ని వేడుకొనుచున్నారు.

# మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సిరిపురం సైదల్లిపురం గ్రామాలలో సీసీ రోడ్లకు శంకుస్థాపన





**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఫిబ్రవరి 23:** మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం,విద్యుత్,ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క కృషి తో మంజూరైన నిధులతో సిరిపురం సైదెల్లిపురం గ్రామాలల్లో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్లకు శంకుస్థాపన చేయటం జరిగింది.కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంపా వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్ణాటి రామారావు నిడమానూరు వంశీ కృష్ణ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య సైదెల్లిపురం గ్రామ మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు కోటా డేవిడ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వనమా పిచ్చయ్య,కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, చీరాల వెంకటేశ్వరరావు మరియు కంభంపాటి సునందరావు, కంటిపూడి పున్నయ్య, మన్నేపల్లి గురునాథం, మన్నేపల్లి వెంకన్న , నంద్రు విజయరావు, కనకపుడి బార్ వెంకటేశ్వర్లు, రాయపూడి ప్రసాద్, నల్లమల్ల శ్రీను, గ్రామ పెద్దలు కొబ్బరికాయ కొట్టి రోడ్ల పనులను ప్రారంభించారు.

# ఔట్ సోర్సింగ్ ఏజెన్సీపై అనుమానాలెన్నో..?

**-ఆసుపత్రుల్లో 148 మంది కార్మికులు నిజమేనా.?**

**-ఔట్ సోర్సింగ్ ఏజెన్సీపై ఎమ్మెల్యే మెగా రెడ్డి నజర్.**

**-గుట్టుగా నియామకాలు చేపడుతున్న కాంట్రాక్టర్.**

**-జిల్లా కేంద్రంలో హాట్ టాపిక్ గా కార్మికుల నియామకంపై చర్చ.**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి)**

వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి తో పాటు మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో 2022 నుంచి 148 మంది కార్మికులను విధుల్లోకి తీసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రెండేళ్లు దాటి పోతున్నా ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కార్మికులు లేరనేది బహిరంగ రహస్యమే. గత ప్రభుత్వ హయాంలోని నాయకులను, కొందరు అధికారులను ప్రసన్నం చేసుకున్న ఏజెన్సీ నిర్వాహకుడు నిబంధనలకు విరుద్ధంగా 80 మంది పైచిలుకు ఉన్న కార్మికులతోనే విధులను నెట్టుకొస్తున్నట్లు తెలుస్తోంది. కానీ ప్రభుత్వం నుండి 148 మంది కార్మికులు ఉన్నట్లు నిధులు విడుదల అవుతున్నాయి. 50 నుంచి 60 మంది కార్మికుల వేతనం ఏజెన్సీ నిర్వాహకులతో పాటుగా గత ప్రభుత్వంలోని పెద్దలకు సైతం నేటికీ ముడుపులు అందుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇదే విషయమై ఏజెన్సీ నిర్వాహకుడు శ్రీకాంత్ రెడ్డిని వివరణ కోరగా ఏజెన్సీ మొదలైనప్పటినుండి 148 మంది కార్మికులకు తగ్గకుండా తమ దగ్గర ఉన్నారని అంతే మందికి అప్పటినుంచి వేతనాలు ఇస్తున్నామని చెబుతున్నాడు. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని ఆసుపత్రి వర్గాలు, పలువురు కార్మికులు కొట్టి పారేస్తున్నారు. ఆసుపత్రిలో 148 మంది కార్మికులు ఉంటే ఒకేరోజు అందరినీ సమావేశపరిచి ఎవరెవరు ఎప్పుడు విధుల్లో చేరారని ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు ప్రశ్నిస్తే అసలు బాగోతం బయటపడుతుందంటున్నారు. ఒక కార్మికుడికి కాంట్రాక్టర్ శ్రీకాంత్ రెడ్డి చెప్పిన లెక్కన చూస్తే నెలకు 11,500 ఇస్తున్నారు. ఈ లెక్కన 148 మందికి 17 లక్షల పైచిలుకు అవుతుంది. అయితే ఆసుపత్రిలో 148 మంది కార్మికులు లేరని విచారణ చేయాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. 30 నుంచి 50 మంది కార్మికులు తక్కువగా ఉన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవేళ 30 మంది కార్మికులు తక్కువగా ఉంటే ఒక నెల మూడు లక్షల 45000, ఒకవేళ 50 మంది తక్కువ ఉంటే ఐదు లక్షల 75000 ఎవరి ఖాతాలోకి పోతున్నాయి.. ఎక్కడికి పోతున్నాయి అనేది తేలాల్సి ఉంది. గుట్టుగా నియామకాలు ఆసుపత్రిలో 148 మంది కార్మికులు ఉన్నట్లు కాంట్రాక్టర్ చెబుతున్నప్పటికీ ఇటీవలి కాలంలో మాతా శిశు ఆరోగ్య కేంద్రంతో పాటు జనరల్ ఆసుపత్రిలో గుట్టుగా నియామకాలు జరిగాయి.. ఈ నియామకాలు ఒకట్రెండు అయితే పర్వాలేదు కానీ




పదుల సంఖ్యలో జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. మొదటి నుంచి 148 మంది కార్మికులు కాంట్రాక్టర్ చెప్పినట్లుగా ఉంటే ఈ మధ్యకాలంలో నియామకాలు చేపట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని అలా నియమించిన వారి బ్యాంకు వివరాలు తెలిస్తే అసలు కథ తేటతెల్లం అవుతుందని అధికారులు సైతం ఈ విషయంపై పెద్దగా పట్టించుకోవడంలేదని కార్మికులు వాపోతున్నారు. అధికారుల తీరు కూడా కార్మికులతో పాటుగా రాజకీయ నాయకులకు సైతం అనుమానం కలిగించే చర్యలకు దారితీస్తుండడం గమనార్హం.

**మొదటి నుంచి 148 మందే పనిచేస్తున్నారు**

2022 లో ఏజెన్సీ తీసుకున్నప్పటినుంచి ఆసుపత్రిలో పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లు, సూపర్వైజర్లు కలిపి 148 మంది ఉన్నారు. 148 మందికి ప్రభుత్వం నిర్దేశించిన బెడ్ల ప్రకారం జీతాలు ఇస్తున్నాం. ఈ మధ్యకాలంలో ఎలాంటి సిబ్బందిని నియమించారా అని అడగ్గా ఆయన సమాధానం దాటవేశారు.

# ఎమ్మెల్యే ఆకాంక్ష.. తిరుమల యాత్ర!

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీనివాస్ యాదవ్ జగత్ పల్లి) :** వనపర్తి ఎమ్మెల్యేగా తమ అభిమాన నాయకుడు తూడి మేఘారెడ్డి గెలుపొందితే పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల యాత్ర చేయాలనుకున్న ఆ గ్రామస్తుల కోరిక నెరవేరింది. భగవంతుడి అనుగ్రహంతో ప్రజల ఆశీస్సులతో తమ కోరిక నెరవేరిందని కోరిన కోరికకు మొక్కు చెల్లించేందుకు కాలినడకన తిరుమల క్షేత్రానికి బయలుదేరారు. వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 12 మంది గ్రామస్తులు తిరుమల యాత్రకు ఎమ్మెల్యే ఆకాంక్ష తీరిందని శుక్రవారం భక్తిశ్రద్ధలతో పయనమయ్యారు. ఈ మేరకు శుక్రవారం చిమనగుంటపల్లి నుంచి కాలినడకన సుమారు 10 కిలోమీటర్లు నడుస్తూ జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ కు చేరుకున్న వారికి స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. తిరుమల వెళ్లే కాలినడక యాత్రికులకు ఉత్తరీయంలతో సన్మానిస్తూ యాత్ర దిగ్విజయం కావాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారు శ్రీనివాస్ గౌడ్, లక్కాకుల సతీష్ కుమార్ లు వారికి ఎనర్జీ డ్రింక్స్ తో పాటు వాటర్ బాటిల్స్ అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిమనగుంటపల్లి గ్రామస్తుల ఆకాంక్ష నెరవేరడంతో వారు చేపట్టిన తిరుమల పాదయాత్ర దిగ్విజయం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో తిరుమలకు బయలుదేరిన వారిలో శ్రీకాంత్ రెడ్డి, బుచ్చారెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, వాకిటి సత్యనారాయణ, భాస్కరరావు, శ్రీధర్ రెడ్డి, బాబు, రామచంద్రా రెడ్డి, అబ్రహం, దూదేష్, సోమ్లా నాయక్, సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సిబ్బంది అడ్వకేట్ బుచ్చన్న, నందిపేట తిరుపతి యాదవ్, కాంగ్రెస్ నాయకులు మధు గౌడ్, మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, హీరో హెూండా గోపాల్, నందిమల్ల చంద్రమౌళి, పురుషోత్తం, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

